2 లో..



మున్సిపల్ పోలింగ్‌కు సర్వం సిద్ధం..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి



బుధవారం 11 ఫిబ్రవరి 2026 పేజీలు : 14



## జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకుప్రజలందరూ సహకరించాలి

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

2 లో..

## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

- పోలింగ్ స్టేషన్ లు : 22- మొత్తం ఓటర్లు : 12801
- పోటీలో ఉన్న అభ్యర్థులు : 41- మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి



3 లో..

## పోలింగ్‌కు అంతా సిద్ధం..!

- సహాయ ఎన్నికల అధికారి శ్రీనివాస్ డి ఆర్ సి సెంటర్ నుండి సామాగ్రి పంపిణీ పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అధికారులు



5 లో..

# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

## జిల్లాలో 100 శాతం ఓటింగ్ నమోదు కావాలి - కలెక్టర్ హనుమంత రావు






భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి)

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11న జరిగే పోలింగ్ ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం పోచంపల్లిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ నిమిత్తం చేపట్టిన మెటీరియల్ పంపిణీ ప్రక్రియను, భోజన సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, లైటింగ్, త్రాగునీరు, లంచ్, డిన్నర్ వంటి ఏర్పాట్లు సక్రమంగా ఉండాలన్నారు....మిగతా 2లో

# మున్సిపల్ పోలింగ్‌కు సర్వం సిద్ధం.. ఆర్డీవో సూర్యనారాయణ





**కోదాడ టౌన్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని సీసీఆర్ విద్యా నిలయం పంపిణీ కేంద్రం నుంచి ఎన్నికల అధికారులు మంగళవారం పోలింగ్ సామాగ్రిని ఆయా కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 491 మంది సిబ్బంది పీఓ, ఏపీఓ, ఓపీఓ విధుల్లో పాల్గొంటున్నారని



తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రితో సిబ్బంది తమకు కేటాయించిన బూతులకు చేరుకున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా సుమారు 200 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని వివరించారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పట్టణమంతా పోలీసుల పహారాలో ఉందని స్పష్టం చేశారు.ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.




# జిల్లా లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకుప్రజలందరూ సహకరించాలి**

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 10,( ప్రజాజ్యోతి ) :**

జిల్లాలో జరుగనున్న మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా ,నిష్పక్షపాతంగా,ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండానిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.మంగళవారం మిర్యాలగూడ పోలింగ్ ఏర్పాట్ల సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నల్లగొండ కార్పొరేషన్, 6 మున్సిపాలిటీలలో జరిగే ఎన్నికల నిర్వహణ కోసం తన ప్రత్యక్ష పర్యవేక్షణ లో ఒక అడిషనల్ ఎస్పీ, ఆరుగురు డీఎస్పీలు, 29 మంది సీఐలు, 84 మంది ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం 1097 మంది, 5 ప్లాటున్ల టిజిఎస్పీ పోలీస్ సిబ్బందిని నియమించి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ నెల 11న ఒక కార్పొరేషన్ తో పాటు 6 మున్సిపాలిటీలలో 164 వార్డులో 473 పోలింగ్ స్టేషన్లలలో జరగనున్న ఎన్నికల్లో 66 సమస్యాత్మక పోలింగ్ స్టేషనులను గుర్తించి, ఆయా పోలింగ్ స్టేషన్ పరిధిలో అదనపు బలగాలు, 7 స్ట్రైకింగ్ ఫోర్స్,14 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 47 రూట్ మొబైల్ పార్టీలు, 8 ఎస్ఎస్టి టీంలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా చిన్నపాటి సమస్య తలెత్తినా అక్కడికక్కడే పరిష్కరించే విధంగా ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల సమయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలను కట్టడి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణరూపొందించామని ఎస్పీ తెలిపారు. గత ఎన్నికల్లో గొడవలు, కేసుల్లో ఉన్న నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లను గుర్తించి జిల్లా వ్యాప్తంగా 333 మందిని బైండోవర్



చేయడంతో పాటు, వారి కదలికలపై నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా గొడవలకు గానీ, అసాంఘికకార్యకలాపాలకు గానీ పాల్పడితే కఠినమైన,చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున, ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటలను ప్రేరేపించే వస్తువులుతీసుకురావడానికి అనుమతిలేదన్నారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందని, కావున నలుగురు కంటే ఎక్కువ మంది గుంపులు గా ఉండరాదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల పరిధిలో ఎవరూ ఉండకూడదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలింగ్ కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాలలో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు నగదు, మద్యం, వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చట్టబద్ధ చర్యలను అతిక్రమిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగానిర్వహించేందుకు ప్రజలు పోలీసు యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించాలన్నారు. ఆయన వెంట మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు, సిఐ లు నాగభూషణరావు, జె సోమ నరసయ్య, పి నాగ దుర్గాప్రసాద్, ఎస్సైలు తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**జిల్లాలో 100 శాతం ఓటింగ్ నమోదు కావాలి**

**- కలెక్టర్ హనుమంత రావు**

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ సిబ్బందిని, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లను పోలింగ్ కేంద్రాలకు ఎస్కార్ట్ వాహనాల ద్వారా తరలించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు సరిగా ఉన్నాయా లేదా ముందుగా పరిశీలించిన తర్వాతే సిబ్బందికి అప్పగించాలని తెలిపారు. పకడ్బందీగా పోలింగ్ జరగాలనే లక్ష్యంతో జిల్లాలోని 6 మున్సిపాలిటీల్లో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పోలింగ్ సిబ్బంది కూడా తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి సంబంధించిన అన్ని సామగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే పరిశీలించి జాగ్రత్తగా పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలని ఆదేశించారు. రేపు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కావాలని, ఈ రోజు రాత్రికల్లా పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఓటర్లు కూడా ఉదయమే పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఈ మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలో 100 శాతం ఓటింగ్ నమోదు కావాలని ఆకాంక్షించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో జరుగుతున్న పోలింగ్ విధానాన్ని నిశితంగా పరిశీలించాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.అంజన్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమి కబ్జా





**గుండాల, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ భూములను రక్షించాల్సిన రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. విలువైన ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు జరుగుతున్నా అధికారులు స్పందించడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గుండాల మండలంలోని వస్తా కొండూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 195లో పేదలకు పంపిణీ చేసిన భూమి అనంతరం సుమారు 49.13 ఎకరాల ప్రభుత్వ భూమి మిగిలి ఉన్నట్లు సమాచారం. ఈ భూమిని గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు అక్రమంగా స్వాధీనం చేసుకుని గత మూడు రోజులుగా జేసీబీ యంత్రాలతో భూమిని చదును చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ఉన్న రెవెన్యూ అధికారులు ఈ వ్యవహారంపై ఇప్పటివరకు స్పందించకపోవడం పట్ల గ్రామ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఆక్రమణలను అరికట్టి ప్రభుత్వ భూమిని రక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**ఆలేరు ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కట్కూరి నరసమ్మ కుటుంబాన్ని శాలివాహన (కుమ్మరి) సంఘం పరామర్శించి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు, బియ్యాన్ని పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబాలకు సంఘం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తారని సంగం మండల అధ్యక్షులు సుధీర్ కుమార్ తెలిపారు.



ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జి సత్యనారాయణ గంగదారి శ్రవణ్, శనిగరం హరీష్, జి సత్తయ్య పరమేష్ బాలస్వామి బిక్షపతి ఉపేందర్, రామస్వామి రాములు ఎల్లయ్య నరసయ్య ఇస్తారి స్వామి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో పోలింగ్ సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు

## పోలింగ్ బాక్స్ తో వెళుతున్న సిబ్బంది

## పోలింగ్ కేంద్రానికి వెళ్లేందుకు బస్సు ఎక్కుతున్న సిబ్బంది

**ఆలేరు ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి**

అధికారులకు సిబ్బందికి సూచనలు చేస్తున్న ఆర్డీవో కృష్ణారెడ్డి పూర ఎన్నికల అధికారి శ్రీనివాస్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు





మున్సిపల్ కేంద్రంలో పూర ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అధికారులు ఎన్నికల సిబ్బందికి పోలింగ్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు అవసరమైన ఇతర సామాగ్రిని అందజేశారు. నాలుగు రూట్లుగా ఏర్పాటుచేసి మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాల వరకే రూట్ల వారిగా సిబ్బంది కేటాయించిన వాహనాలలో పోలి కేంద్రాలకు వెళ్లిపోయారు.

## పోలింగ్ కేంద్రాలు సిబ్బంది రూట్లు

పురపాలకలో 12 వార్డులు ఉండగా 8 లొకేషన్ లో 24 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రీసైటింగ్






అధికారి సహాయ ప్రిసైటింగ్ అధికారి ముగ్గురు ఓపిఓ లను నియమించారు. వార్డు అధికారులు బిఎల్ఓ లను పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటారు. ఒక రూటు అంతా కూడా జోనల్ అధికారి ఆధీనంలో ఉంటుంది.

**ఆలేరులో 12 వార్డులు 13 ,632 మంది ఓటర్లు**

ఆలేరు మున్సిపాలిటీలలో 13,632 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించులోనూన్నారు. మొత్తం 12 వార్డులు ఉన్నాయి. 24 మంది పిఓలు 24 మంది ఏపీవోలు 72 మంది పిసీలు విధుల్లో ఉంటారు. మరో 14 మంది పిఓలు ఏపీవోలు పిఓలు రిజర్వులో ఉంటారు మూడు పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకంగా ప్రాంతంగా గుర్తించారు. ఆయా ప్రాంతాల వద్ద పోలీసు బందోబస్తు అదనంగా ఉంటుందని అధికారులు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

**- పోలింగ్ స్టేషన్ లు : 22**

**- మొత్తం ఓటర్లు : 12801**

**- పోటీలో ఉన్న అభ్యర్థులు : 41**

**- మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి**

**హాలియా,ఫిబ్రవరి10(ప్రజా జ్యోతి)**

మున్సిపాలిటీ ఎన్నికల అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హాలియా మున్సిపాలిటీలో మొత్తం ఓటర్లు 12801ఉన్నారు. పురుషులు 6270 మహిళలు 6529 ఇతరులు 02 ఉన్నారని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ12 వార్డులకు గాను10 వార్డు ఏకగ్రీవం కాగా మిగతా 11 వార్డులకు 23 పోలింగ్ కేంద్రాలు 140 మంది పోలింగ్ సిబ్బంది 100 మంది పోలీసులను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గురువారం(నేడు) ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది.ఫిబ్రవరి13న ఫలితాలను ప్రకటించనున్నారు. మున్సిపల్ ఎన్నికల కోసం ఆర్వోలు ఏఆర్ఓ లకు శిక్షణ ఇచ్చామన్నారు.ప్రభుత్వ ఐటిఐ కళాశాల అనుముల లో డిస్ట్రిబ్యూషన్ ఛ రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఓటర్లు ఇబ్బందులు పడకుండా పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. దివ్యాంగులు వృద్ధులకు వీల్ చైర్లు అందుబాటులో ఉంచామని చెప్పారు.మహిళలకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.పోలింగ్ కేంద్రాలు సీసీ కెమెరాల నిఘాలో ఉంటాయని చెప్పారు.పోలింగ్ సమయంలో మద్యం షాపులు మూసి వేయడంతో పాటు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.ప్రతి ఓటర్ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఎండిఓ సుజాత పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని కార్మిక సంఘాల పిలుపు

## కనీస వేతనం రూ.25,600గా నిర్ణయించాలని డిమాండ్

**గుండాల, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):**

ఈ నెల 12న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు ఇటుకల పరుశరాములు పిలుపునిచ్చారు. మంగళవారం గుండాల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించి మండల అభివృద్ధి అధికారి చండీరాణి, ఎంపీవో సలీంలకు సమ్మె నోటీసును అందజేశారు.ఈ సందర్భంగా పరుశరాములు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.25,600గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, కార్మికులపై పని భారం తగ్గించాలని కోరారు. చట్టబద్ధమైన సౌకర్యాలను కల్పించడంతో పాటు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని, వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని తెలిపారు.అలాగే గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, పంచాయతీ సిబ్బందిని రెండో పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలని, జీఓ 51 విధానాన్ని సవరించాలని కోరారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరీలను కొనసాగించాలని, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలని, అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు కల్పించాలని తెలిపారు.పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ సౌకర్యాలు, రూ.10 లక్షల ప్రమాద బీమా, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. పంచాయతీ సిబ్బందిని శాశ్వతం చేయడంతో పాటు వేతనాలు పెంచాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ అవసరాలకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు లేదా ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనారోగ్యంతో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,



మరణించిన కార్మికుల దహన సంస్కారాల కోసం ప్రస్తుతం ఇస్తున్న రూ.10,000ను రూ.30,000కు పెంచాలని, తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలని పేర్కొన్నారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 12న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూదగాని రామచంద్రయ్య గౌడ్, ఎల్లయ్య, అన్నెపర్తి గిరి, యాదమ్మ, ఇందిర, వెంకటేశం, రాజు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలి

## జననీ సంస్థ ఫౌండర్ కం చైర్మన్ మైదం భాస్కర్

**ఆలేరు ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి**

ఆలేరు పురపాలక సంఘం ఎన్నికలలో ఆలేరు ప్రజలందరూ ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును బాధ్యతయుతంగా వినియోగించుకోవాలని జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ కం చైర్మన్ మైదం భాస్కర్ పిలుపునిచ్చారు .ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది పౌరులకు లభించిన అత్యంత



శక్తివంతమైన వజ్రాయుధమని అన్నారు అలాంటి ఓటును డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు వేయడం పౌరుల కర్తవ్యం అని అన్నారు. సరైన నాయకుడిని ఎన్నుకోవడం ద్వారా ఆలేరు అభివృద్ధి బాటలు వేయవచ్చని అన్నారు. రాజ్యాంగ నిర్మాత మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓటు విషయంలో మాట్లాడుతూ మీ చేతికి నేను కత్తి ఇవ్వలేదు ఓటు అనే ఆయుధాన్ని ఇచ్చాను మీ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఓటు అనే శక్తివంతమైన ఆయుధంతోనే మార్పు తీసుకురావచ్చు అని అంబేద్కర్ అన్నారని చెప్పారు.

# ఎన్నికలు ప్రశాంతంగా నిష్పక్షపాతంగా జరిగేలా పోలీస్ శాఖ చూడాలి

## పోలీస్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ అక్షాంశు యాదవ్

**ఆలేరు ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి**

ఎన్నికలు ప్రశాంతంగా నిష్పక్షపాతంగా జరిగేలా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అక్షాంశు యాదవ్ అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ అక్షాంశు యాదవ్ జడ్పీ హైస్కూల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆలేరులో నెలకొన్న పరిస్థితులు ఎన్నికల




నిర్వహణ తీరును ఎస్పీ స్వయంగా పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని సుమారు వందమంది పోలీసులు ఉన్నారని ప్రజలను ప్రేరేపించేందుకు నగదు మద్యం ఆశ చూపే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ రోజు ఎలాంటి అవంతర్య సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని సమస్య ఆత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిగా పెట్టాలని పోలీస్ అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస నాయుడు, సిఐ యాలాద్రి, ఎస్ ఐ వినయ్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# చౌడంపల్లిలో పట్టపగలే భారీ చోరీ

**నార్కట్ పల్లి, ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి ):**

మండలం లోనిచౌడంపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన స్థానికంగా కలకాలం రేపింది. గ్రామానికి చెందిన బొల్లు వెంకటరెడ్డి తన కుమారుడి వివాహ ఖర్చులకోసం తీసుకువచ్చిన నగదును ఇంట్లోని బీరువాలో భద్రపరిచారు. సోమవారం ఉదయం సుమారు 8 గంటల కు ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో బయటకు వెళ్లారు. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో తిరిగివచ్చి చూడగా ఇంటి ప్రధాన తలుపు తాళాన్ని గుర్తు తెలియని దొంగలు ఇనుప రాడ్డు సహాయంతో విరగొట్టినట్లు గుర్తించారు బీరువాలో ఉంచిన రూ. 4,50,000 నగదు, అలాగే సుమారు సుమారు రెండు తులాల 2 తులాలనర బంగారు నల్లపూసల గొలుసు చోరీకి గురైనట్లు బాధితుడు గుర్తించాడు. ఈ ఘటనపై బాధితుడు నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్ఐ పందిరి విష్ణు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు అనంతరం సీఐ కైకూరి నాగరాజు తో కలిసి



సంఘటన స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీమ్‌ను పిలిపించి ఆధారాలు సేకరించారు. దొంగలను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు పట్టే గాలింపు చర్యలు చేపట్టినట్టు తెలిపారు.

# రాచకొండ పర్యాటక, మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గుట్టలలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరిగే రాచకొండ పర్యాటక, మహాశివరాత్రి ఉత్సవాల వాల్ పోస్టర్లను మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ ఉత్సవాలలో గతంలో రాచకొండ రాజులు నిర్మించిన దేవాలయాలు తటాకాలను, విశిష్టతను ప్రజలకు వివరించే కార్యక్రమాలను రాజప్ప సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, సంస్థాన్ నాయకత్వం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, రాజప్ప సమితి అధ్యక్షుడు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సూరపల్లి వెంకటేష్, సలహాదారు కడారు అంజిరెడ్డి, సభ్యుడు భీమనపల్లి గాలయ్య, కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కొండేటి నరసింహ, వెదుళ్ళ వెంకట్ రెడ్డి, మోగదాల సత్తయ్య, షకీలమెట్ల వెంకటేశం, బాకారం గణేష్, మురళి యాదవ్, రత్తిపల్లి యాదయ్య, స్థానిక విలేకరులు కొత్త బాలరాజు గౌడ్, ఉప్పల వెంకటేష్, సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఫణిగిరి లో మహిళా సంఘం నూతన భవనానికి శంకుస్థాపన...

**నాగారం, ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి.**

నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో అంచనా వ్యయం రూ.10 లక్షలతో (రూ౦+) మహిళా సంఘం నూతన భవనం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధి ద్వారానే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ నూతన భవనం మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. భవన నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమ్ సింగ్, కార్యదర్శి సురేష్, పి ఆర్ ఏ ఈ, గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి, ఉప సర్పంచ్ వల్లాల భాను ప్రకాష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు రామ్ రెడ్డి, నరసింహారెడ్డి, బత్తుల కరుణాకర్, లక్ష్మీకాంత్, శేఖర్ రెడ్డి, రావుల సత్తయ్య, మందుల వెంకన్న, విద్యాసాగర్, కల్లెట్లపల్లి మనోజ్, మహిళా సంఘం సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# 31,వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సుమయ్య తబస్సుం ను భారీ మెజారిటీ తో గెలిపించండి

## మొదటి విడతలో 31వ వార్డులో కోటి రూపాయలతో అభివృద్ధి

**భువనగిరి,ఫిబ్రవరి 10**

(ప్రజాజ్యోతి)భువనగిరి మున్సిపాలిటీ లోని 31వ, వార్డు,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ,చేస్తున్న సుమయ్య తబస్సుం షఫీఖ్







అహ్మద్ (జావీద్) గెలుపు లో భాగంగాబాబా ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ అధినేత ఎం ఏ మజీద్ బాబా మాజీ డీసీసీ ప్రధాన, కార్యదర్శి ఎండీ మజహర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆబెద్ అలీ ఆధ్వర్యంలో, ఎన్నికల ప్రచారం నిర్వహించ డం జరిగింది. ఈ సందర్భంగా మజీద్ బాబా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రజాపాలన లో అనేక సంక్షేమ పథకాలు వచ్చాయాని అందులో ఉచిత కరెంట్,రేషన్ కార్డులు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతులకు రుణమాఫీ ఆరోగ్య శ్రీ డబ్బులు 10లక్షలు రెట్టింపు,ప్రజలకు సన్న బియ్యం పంపిణీ,డబల్ బెడ్ రూం ఖాళీ స్థలాలకు 5లక్షల,ఋణం వంటి అనేక రకాల పథకాలతో ప్రజలు సంతోషం గా ఉన్నారని అన్నారు. అదే విధంగా గతం లో 30,వ వార్డు కౌన్సిలర్ గా ఉన్నప్పుడు షఫీఖ్ అహ్మద్ పేద ప్రజలకు అత్యధిక ఇండ్లు ఇప్పించారని గుర్తు చేశారు. అలాగే 31వ,వార్డు లో గడప గడప కు కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావాలంటే మైనారిటీ లు మరియు ఇతర వర్గాల వారు,మన కౌన్సిలర్ గా సబిహా సుల్తానా షఫీఖ్ అహ్మద్ ను గెలిపించుకొని 31వ,వార్డును ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుకుం దామని అన్నారు. ఓటరు మహాశ యులు చెయ్యి గుర్తు సిరియల్ నెంబర్ 3 పై అత్యధిక ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారం లో మాజీ కౌన్సిలర్ వెంకట్ నర్సింగ్ నాయక్,షాదీఖానా చైర్మన్ ఎండీ ఏజాస్,ఎండీ హామెద్,నాయకులు జలీల్ షరీఫ్ఎండీ సలీం,ఎండీ మసూద్,ఎండీ సలీం,వసీమ్ ఎండీ అప్పు,మహిళా నాయకురాలు మాటూరి అచ్చాలు, బానోత్ అనూష బానోత్ నరేందర్ ఖలీఖ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# పోలింగ్‌కు అంతా సిద్ధం..!

**- సహాయ ఎన్నికల అధికారి శ్రీనివాస్**

**డి ఆర్ సి సెంటర్ నుండి సామాగ్రి పంపిణీ**

**పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అధికారులు**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 10,( ప్రజాజ్యోతి ):**



మిర్యాలగూడ మున్సిపాలిటీలో నేడు జరిగే రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా సహాయ ఎన్నికల అధికారి, మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. మిర్యాలగూడ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఏర్పాటుచేసిన డీఆర్సీ కేంద్రం నుండి మున్సిపల్ ఎన్నికల నిర్వహణకుసంబంధించిన పోలింగ్ సామాగ్రిని, బ్యాలెట్ బాక్స్ లను సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలింగ్ ఉద్యోగులు ఎన్నికల సామాగ్రిని క్షుణ్ణంగా పరిశీలించి తీసుకెళ్లాలన్నారు. బ్యాలెట్ పేపర్లను అత్యంత జాగ్రత్తగా తనిఖీ చేయాలనికోరారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా ఆర్వోలు, ఏఆర్ఓ లు రూట్ అధికారులకుసమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే మిర్యాలగూడ మున్సిపాలిటీలో మొత్తం 48 వార్డులకు గాను 193 మంది కౌన్సిలర్ అభ్యర్థులు బరిలో ఉన్నారని వెల్లడించారు. 48 వార్డుల్లో మొత్తం 93,202 మంది ఓటర్లు ఉండగా,ఇందులో45128 మందిపురుషులు,47878 మంది మహిళాలు, ఇతరులు 14 మంది ఉన్నారని తెలిపారు. 48 వార్డులకు గాను మొత్తం 144 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మున్సిపాలిటీలోని 15ప్రాంతాలలో 46 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించా మన్నారు. 810 మంది ఎన్నికల విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అంతేగాక మూడు వందల మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ నిర్వహణలో ఆర్వోలు,ఏఆర్ఓ లు,నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండి, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలనిసూచించారు. ఆయా వార్డులకు సంబంధించి పోలింగ్ సిబ్బందికి సామాగ్రినీ. బ్యాలెట్ బాక్స్ ను అందజేసినట్లు తెలిపారు. ఇప్పటికే 260 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య, బాలు, తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డ్రగ్స్ పై అవగాహనా సదస్సు:డీ ఎల్ యెస్ ఏ. సెక్రటరీ మాదవి లత.

**రాజాపేట (యాదగిరిగుట్ట ) ఫిబ్రవర్ 10( ప్రజా జ్యోతి )**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ, యాదాద్రి బార్ సోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్య నిషేధ చట్టాలు, చెడు ప్రభావం అంశాలపై న్యాయవిజ్ఞాన సదస్సును యాదగిరిగుట్టలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి మాధవి లత మాట్లాడుతూ మత్తుపదార్థాలకు బానిసలు అయితే తమ జీవితాలను శూన్యం చేసుకోవాల్సి వస్తుంది అని ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకూడదని వారి జీవితాన్ని అంధకారం చేసుకోరాదని మత్తుపదార్థాల నిషేధ చట్టం పగడ్బందీగా అమలు అవుతుందని, చట్టంలోని ప్రతి నేరం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందని, సంఘంలో ఉండే ప్రతి ఒక్కరు మత్తు పానియాల నిషేధంలో బాధ్యతగా వ్యవహరించాలని తెలియజేశారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ విష్ణుమూర్తి మాట్లాడుతూ తమ శాఖ జిల్లాలో మత్తుపదార్థాల నిషేధానికి తీవ్రమైన కృషి చేస్తుందని, అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నట్లు, మత్తు పదార్థాల వాడకం సంఘంలో చాప క్రింద నీరులాగ ఎక్కువ అవుతుందని, వాటి బారిన పడడానికి వ్యాపారులు అనేక రకాలుగా మభ్యపెడుతున్నారని, ఈ చట్టంలో ఎవరైనా నేరం చేసినట్లయితే వారికి బెయిల్ కూడా దొరకడం కష్టమని, తీవ్రమైన శిక్షలే కాకుండా, ఫైన్ కూడా అధిక మొత్తంలో ఉంటుందని, ఈ నేరానికి సంబంధించి వివిధ ఉదాహరణలతో విద్యార్థులకు విషధికరించారు. యాదాద్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు,శ్రీహరి, ఉపాధ్యక్షులు పెంట రమేష్ మరియు మీడియేషన్ న్యాయవాది యం. రాజిరెడ్డి మాదక ద్రవ్య నిషేధం సంఘంలో అందరి బాధ్యతని విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని, చెడు అలవాట్లకు లోనైతే వారి భవిష్యత్తు అంధకారం చేసుకోవడమే కాకుండా వారి తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నెరవేర్చలేరని తెలిపారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బొమ్మ వెంకటేష్ మాట్లాడుతూ తమ వ్యవస్థ ద్వారా అర్హులైన వారందరికీ న్యాయ సహాయం అందజేస్తున్నట్లు ఎవరైనా బాధితులు ఉంటే వారు న్యాయ సేవా సంస్థను ఆశ్రయించవచ్చని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 15100 ద్వారా సంప్రదించి సరైన న్యాయ సహాయం పొందవచ్చు అని తెలియజేశారు. న్యాయ సహాయ న్యాయవాది సాయి




శ్రీనివాస్ పి పి టి ద్వారా మాదకద్రవ్య నిషేధ చట్టం, శిక్షలు, వాటి అమలు అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థుల చదువు, క్రమశిక్షణపై విశేషంగా కృషి చేస్తున్నట్లు, విద్యార్థిని విద్యార్థులకు వారి సంస్కరణకు అనేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాదక ద్రవ్య నిషేధంపై ప్లెడ్జ్ ను అందరితో న్యాయమూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాధాకృష్ణ, దీపిక, వేణుకుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ఇన్చార్జి ఉపేందర్, లెక్చరర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికలను అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలి..!

**- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**




**మిర్యాలగూడ,ఫిబ్రవరి 10, ( ప్రజా జ్యోతి ):**

మునిసిపల్ ఎన్నికలను అధికారులు సమర్ధవంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. మంగళవారం మిర్యాలగూడ మున్సిపాలిటీ 48 వార్డుల 144 పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్తున్న ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, ఆథర్ పోలింగ్ ఆఫీసర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో సమన్వయంతో పోలింగ్ నిర్వహించాలని ఆయన కోరారు. పోలింగ్ కేంద్రంలో ఎవరితోనూ వాగ్వివాదానికి దిగ వద్దని ఆయన హితవు చేశారు. ఎవరైనా ఏమైనా సృష్టించిదానికి యత్నస్తే చట్టపర చర్యలు తీసుకునేందుకు పోలిస్ యంత్రాంగముంటుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ జి శ్రీనివాస్, మిర్యాలగూడ తహసీల్దార్ పి. శ్రీనివాస్, ఎంపిడిఓలు ఎం. శేషగిరి శర్మ, వంశీధర్, మాస్టర్ ట్రైనర్స్ బాలు, జి. కోటయ్యలున్నారు.

## గల్లంతైన తల్లం పుల్లయ్య మృతదేహం లభ్యం:

**నిడమానూరు, ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండలంలోని ముకుందాపురం శివారులోని ఎడమకాల్వలో శనివారం అదుపు తప్పి కారు గల్లంతైన ఘటనలో తల్లం పుల్లయ్య మృతదేహం లభ్యం కాలేదని విషయం పాఠకులకు విదితమే. శనివారం రాత్రి నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు మృతదేహం కోసం గాలింపు చేపట్టారు .ఫలితం లేకపోవడంతో మృతదేహాన్ని గాలింపు కొనసాగుతుంది.ఈ సమయంలో త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి రిజర్వాయర్ లో తల్లం




పుల్లయ్య మృతదేహం బయట పడడంతో స్థానిక ప్రజలు వెంటనే మృతదేహం లభ్యమైనట్లు పోలీసులకు , కుటుంబ సభ్యులకు హాలియ సీఐ సతీష్ రెడ్డి,నిడమానూరు ఎస్ఐ సురేష్ తెలిపారు.వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు ప్యాడులు అందజేత.

**రాజాపేట, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)**

రాజాపేట మండలం నమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులచే ప్రస్తుత పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం ప్యాడ్స్ పెన్నులు బహుకరించారు. 2005 – 2006 బ్యాచ్ సంబంధించిన విద్యార్థులు కోటగిరి ఉమామహేశ్వరి, వరిమడ్ల పుష్ప లు విద్యార్థుల అభివృద్ధిని కాంక్షిస్తూ పెన్నులు ప్యాడ్స్ పెన్సిల్స్ బహుకరణ చేసారు . ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులకు కూడా మెటీరియల్సు అందజేసారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, మైపాల్ రెడ్డి, సరోజలు వారికి కృతజ్ఞతలు చెప్పారు.




## దిర్శనపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు పరిశీలించిన సర్పంచ్

**నూతనకల్.ఫిబ్రవరి10 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం సర్పంచ్ పాండవుల లింగన్న పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు సమయపాలన పాటిస్తూ వారికి కేటాయించిన పనులను పూర్తిగా చేసినట్లయితే వారికి రోజువారీగా డబ్బులు ఎక్కువగా వస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# పైన ఉదయ సముద్రం నిండే గ్రామ చెరువు ఎండే

### - అయినా పట్టించుకోని అధికారులు

### - రైతుల గోడు వినిపిస్తే లేదా అంటున్న తెలంగాణ ఉద్యమకారుడు ముప్పిడి మారయ్య

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి )

: నార్కట్ పల్లి మండలంలోని బ్రాహ్మణ పెళ్ళెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు నిండుకుండలా తలపిస్తున్న, ఉదయ సముద్రానికి కనీసం ఐదు కిలో మీటర్ల దూరంలో ఉన్న అవురా వాణి గ్రామంలో లో ఉన్న చెరువు నిండకపోవడంతో పంట పొలాలు పూర్తిగా ఎండిపోయాయని, వెంటనే అధికారులు చర్యలు తీసుకొని, ఔరవాణి గ్రామ ప్రజల గోడును వినాలని ప్రభుత్వ అధికారులను సామాజిక ఉద్యమకారుడు ముప్పిడి మారయ్య కోరారు.... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెరువు నిండితే రైతులు బతుకులు మారుతాయని, ఈ గ్రామంలో రైతులు ఇబ్బంది పడే పరిస్థితి ఎందుకు వస్తుంది ఎవరికి అర్థం కావడం లేదని, గెలిచిన సర్పంచ్ గారి మీద కక్షలు కట్టి కిలోమీటర్ కాలువను పూడిచి చెరువు మొత్తం లోకి నీరు చేరకుండా చేశారని, ఇలా చేయడం సర్పంచికి న్యాయం కాదని, రైతు లు ఇబ్బంది పడితే సర్పంచికి పోయేది ఏం లేదని అందరూ, ఐక్యమత్యంతో పోరాడి నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అండతో కాంట్రాక్టర్ తో మాట్లాడి ప్రభుత్వ అధికారి అయిన ఏడి తో మాట్లాడి వీరందరూ సహకారంతో ఈనెల 11 నుంచి 15వ తేదీ లోపు కాల్వ తీసి చెరువు నింపాలని అందుకు గ్రామాల్లో ఉన్నటువంటి రైతులు, మెంబర్లు, ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు బుధవారం కాల్వ పూడికతీయులకు సహకరించాలని ముప్పిడి మారయ్య మీడియా సమావేశంలో తెలిపారు.

# గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

### సర్పంచ్ చురుకంటి లావణ్య

నూతనకల్.ఫిబ్రవరి10 (ప్రజా జ్యోతి):

గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు సర్పంచ్ చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి లు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దనేమీల గ్రామంలో ప్రధాన వీధులలో గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుధ్య కార్మికులతో కలిసి డ్రైనేజీ లోని చెత్తను స్వయంగా తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా చూస్తానని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లమల్ల నరేష్ వార్డు సభ్యులు కనకం చెక్కాని పురం శ్రావణ్ చింతమల్ల నగేష్ మొలుగూరి సంధ్యారాణి గుర్రం అనసూయ గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు తదితరులున్నారు



# 29,వ వార్డు అభ్యర్థి పోతంశెట్టి మంజులను భారీ మెజారిటీ తో గెలిపించండి



### కోటి రూపాయలతో వార్డు అభివృద్ధి చేస్తాను..

### మాజీ మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్వర్లు

భువనగిరి,ఫిబ్రవరి 10

(ప్రజాజ్యోతి)భువనగిరి మున్సిపాలిటీ లోని 29వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ,చేస్తున్న,భువనగిరి మున్సిపాల్ మాజీ ఫ్లోర్ లీడర్ పోతంశెట్టి మంజుల గెలుపు లో భాగంగా కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కౌన్సిలర్ ఇస్తియాక్ అహ్మద్ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రజాపాలన లో అనేక సంక్షేమ పథకాలు వచ్చాయాని అందులో ఉచిత కరెంట్,రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు, ప్రయాణం,రైతులకు రుణమాఫీ, ఆరోగ్య శ్రీడబ్బులు 10లక్షలు రెట్టింపు,ప్రజలకు సన్న బియ్యం పంపిణి,డబల్ బెడ్ రూం ఖాళీ స్థలాలకు 5లక్షల,ఋణం వంటి అనేక రకాల పథకాలతో ప్రజలు సంతోషం గా ఉన్నారని అన్నారు.అలాగే పోతంశెట్టి వెంకటేష్ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ,గతం లో వార్డు కౌన్సిలర్ గా ఉన్నప్పుడు పోతంశెట్టి మంజుల పేద ప్రజలకు,అత్యధిక ఇండ్లు ఇప్పిం చారని గుర్తు చేశారు. అలాగే 29వ వార్డు లో,గడప గడప కు కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావాలంటే మైనారిటీ లు మరియు ఇతర వర్గాల వారు,మన కౌన్సిలర్ గా పోతంశెట్టి మంజులను భారీ మెజారిటీ తో గెలిపించుకొని 29వ,వార్డును ఆదర్శ వార్డుగా,తీర్చి దిద్దుకుం దామని అన్నారు.ఓటరు మహాశ యులు చెయ్యి గుర్తు సిరియల్ నెంబర్ 2 పై అత్యధిక ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని



కోరారు.ఎన్నికల ప్రచారం లో గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్వర్లు నాయకులు రెహాన్, ఆసిమ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# యూరియా యాప్ ను రద్దు చేయాలి:సిపిఎంజిల్లా కమిటీ సభ్యులు కొండేటిశ్రీను

నిడమానూరు,ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి)

:రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన యూరియా యాప్ ను రద్దు చేయాలని మంగళవారం నిడమనూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మాట్లాడుతూ యూరియా స్లాట్ బుకింగ్ తో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.వెంటనే ఆ యాప్ ను రద్దు చేయాలని రైతులు ఆన్లైన్ బుక్ చేసుకుంటేనే యూరియా ఇస్తామనడంతో చిన్న, సన్నకారు రైతులు ఇబ్బందులు పడుతున్నారు.సొసైటీ అధికారులు ఎరువుల డీలర్లు యూరియాను ఆన్లైన్లో ఇలా పెట్టగానే సెకండ్ల వ్యవధిలో స్టాక్ అయి పోతుంది .రైతులు ఒక బస్తా యూరియా కోసం సెల్ ఫోన్లు పట్టాదారు పాస్ పుస్తకాలు పట్టుకొని సొసైటీల ముందు, ఫర్టిలైజర్ షాప్ ల ముందు నిరీక్షణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.నిరక్షరాస్యులు, స్మార్ట్ ఫోన్లు లేని రైతులు యూరియా యాప్ డౌన్లోడ్ చేసుకోవడంలో యూరియా బుక్ చేసుకునే విధానంలో, రెండుసార్లు ఓటిపి ఎంటర్ చేయడంలో, సర్వర్ డౌన్ అని, సిగ్నల్ లేదని, నో స్టాక్ అని చూపించడంలో ఇబ్బందులు పడుతున్నారు. ఒక బస్తా ఏరియా కోసం 40,50 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని, భూమి ఉండి పాస్ పుస్తకాలను లేని రైతులు కూడా ఇబ్బంది పడుతున్నారు .అధికారులు ప్రతిరోజు యూరియా వస్తుందని లెక్కలు



చెబుతున్నారు. కానీ బుక్ చేసుకుంటే నో స్టాక్ అని యాప్ లో చూపిస్తుందని వచ్చిన యూరియాని ఎటు పోతుందో అర్థం కాని పరిస్థితిలో రైతులు ఇబ్బంది పడుతున్నారు .ఫర్టిలైజర్ యజమానులు, సంబంధిత అధికారులు, దళారులు పెద్ద ఎత్తున యూరియా బ్లాక్ దందా నిర్వహిస్తున్న సంబంధిత పై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, యూరియా అంధక పంట పొలాలకు తెగుళ్లు వచ్చి ఎర్రబారుతున్నాయని, ఈ యాప్ విధానం రద్దు చేసి రైతులకు నేరుగా యూరియా సరఫరా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోమాండ్ల గురువయ్య, నల్లబోతు సోమయ్య, కుంచెం శేఖర్, వెంపటి మహేష్, ముత్యాల కేశవులు, తదితరులు ,పాల్గొన్నారు.